# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 07 ఆగస్టు 2023


## చిన్నారి అయేషాను పరామర్శించిన ద్వారకనాథరెడ్డి

రాయచోటి టౌన్, ఆగస్టు 06ప్రభాతవార్త:



పట్టణంలోని రాజుల కాలనీకి చెందిన మెకానిక్ షాహిన్ షా కుమార్తె అయేషాకు రెండు కిడ్నీలు దెబ్బతిని డైలసిస్ అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న గడికోట ద్వారకనాథ్ రెడ్డి ఆదివారం చిన్నారి అయేషాను పమార్శించి అయేషా హాస్పిటల్ ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారి అయేషా హాస్పిటల్ ఖర్చులకు భవిష్యత్‌లో కూడా తనవంతు సహాయసహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. చిన్నారి అయేషాకి 10 సంవత్సరాల వయస్సులోనే రెండు కిడ్నీలు దెబ్బతినడం చాలా బాధాకరమని దేవుని ఆశీస్సులతో చిన్నారి అయేషా త్వరగా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## చంద్రబాబు సభలతో

## వైసిపి నాయకులకు వణుకు



వార్త IV వ పేజీలో

# పోలీస్ స్టేషన్‌లో వ్యక్తి అనుమానాస్పద మృతి

- అశోక్‌నగర్‌లో ఇంటిలోకి చొరబడి చోరీకి యత్నించాడని అనుమానం
- వ్యక్తిని అదుపులోకి తీసుకున్న చిన్నచౌకు పోలీసులు
- ఉదయం అపస్మారక స్థితిలోకి.. గమనించిన పోలీసులు
- రిమ్స్‌కు తీసుకెళ్లేలోపు మృతి
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన కడప డీఎస్పీ



కడప క్రైం, ఆగస్టు 5, ప్రభాతవార్త:

కడప నగరంలోని చిన్నచౌకు పోలీసు స్టేషన్ పోలీసుల అదుపులో ఉన్న వ్యక్తి కప్పా రాజు(45) ఆదివారం ఉదయం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ సంఘటనపై విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసు అధికారులు తెలిపిన వివరాల మేరకు పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా లభించిన సీసీ పుటేజీల ఆధారాల ద్వారా తెలిసిన వివరాలిలా ఉన్నాయి. తూ.గో (ప్రస్తుతం కాకినాడ) జిల్లా ఏలేశ్వరం మండలం, గ్రామానికి చెందిన కప్పా రాజుకు గత ఆరు నెలల క్రితం మద్యం మాన్పించేందుకు వైద్య సేవలను అందించారు. మానసిక పరిస్థితి సరిగా లేదు. ఈనెల 2న తన గ్రామం నఉంచి కడపకు వెల్డింగ్ పని చేసేందుకు బయలుదేరి వచ్చాడని అతని కుమార్తె పోలీసులకు ఇచ్చిన సమాచారం. ఈ క్రమంలో కడపకు చేరుకున్న రాజు పనులు చేసుకుంటుండే వాడు. ఇక్కడ తిరుపతి, వాసుదేవరాజులు పిలిస్తే తన తండ్రి వచ్చాడనీ రెండు రోజుల నుంచి తన తండ్రి ఫోన్ పనిచేయలేదని తెలియజేసింది. ఈనెల 5వ తేదీ సమయంలో చిన్నచౌకు పోలీసు స్టేషన్ పరిధిలో అశోక్‌నగర్‌లో ఎద్దుల బాబు అనే వ్యక్తి ఇంటి వద్దకు వెళ్లి రాజు గేటు తెరిచాడు. తరువాత ఆ ఇంటి ఆవరణలో కూలర్‌ను పగలగొట్టాడు. ఈ క్రమంలోనే ఆ ఇంటి వాకిలిని బలవంతంగా తెరిచాడు. ఇంటివారు గమనించి ఓనరుకు ఫోన్ చేశారు. తరఉవాత జనాలు గుమికూడి డయల్ 100కు ఫోన్ చేశారు. బ్లూకోల్ట్స్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అతన్ని చిన్నచౌకు పోలీసులకు అప్పగించారు. పోలీసు సిబ్బంది అతన్ని అదుపులోకి తీసుకున్నారు. రాజు తనది నెల్లూరని, మతిస్థిమితం సరిగా లేని విధంగా ప్రవర్తించాడు. తరువాత అతనికి నీళ్లను ఇచ్చారు. రాత్రి పోలీసు స్టేషన్‌లోనే రాజు నిద్రించాడు. ఉదయం లాకప్‌లో ఉన్న రాజు 8.51 గంటలకు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. 9.20 గంటలకు గమనించిన మహిళా కానిస్టేబుల్ మరో కానిస్టేబుల్‌కు తెలిపింది. విధుల్లో ఉన్న సిబ్బంది వచ్చి రాజుకు సీపీఆర్ చేశారు. ఆ తరువాత వెంటనే ఆర్ఎంపీ వైద్యుడిని పిలిపించి ప్రథమ చికిత్స అందించారు. వెంటనే ఆటోలో కడప రిమ్స్‌కు తరలించారు. అప్పటికే రాజు మృతి చెందాడని రిమ్స్ వైద్యులు నిర్ధారించారు. అతని ప్యాకెట్‌లో దొరికిన ఐడీ, ఆధార్‌కార్డు ఆధారంగా పోలీసులు అతని చిరునామాను గుర్తించారు. అతని వద్ద లభించిన ఆధారాల మేరకు అతని కుమార్తె రాజేశ్వరికి సమాచారం ఇచ్చారు. అతని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరు నెలల నుంచి మద్యం సేవించకుండా చికిత్స చేయిస్తున్నామని తెలిపింది. ఈ నెల 2న కడపకకు వెల్డింగ్ పని కోసం వచ్చాడని తాను కడపకు చేరుకున్నట్లు తెలియజేశాడని పోలీసులకు వివరించి నట్లు పోలీసులు తెలిపారు. రాజు మృతి విషయాన్ని రాజేశ్వరికి తెలిపామని అతని బంధువులు వచ్చిన తరువాత వారి ఫిర్యాదు మేరకు కేసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు. ఈ సంఘటన స్థలాన్ని కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ పరిశీలించారు. కడప చిన్నచౌకు పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సీఐ శ్రీరాం శ్రీనివాసులు, ఎస్సై రవికుమార్, సిబ్బందిని విచారించారు. ఈ సంఘటనపై సమగ్రంగా విచారిస్తున్నామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కడప రిమ్స్ మార్చురీలో ఉంచారు.



### రాజు మృతిపై నేడు ఆర్డీవో విచారణ

- మృతుని బంధువులకు సమాచారం అందించాం

- మృతిపై పోలీసుల ప్రమేయం లేదు : డీఎస్పీ ఎండీ షరీఫ్

నగరంలోని చిన్నచౌకు పోలీసు స్టేషన్‌లో ఆదివారం మృతి చెందిన రాజు మృతిపై సోమవారం కడప ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి విచారణ జరపనున్నట్లు కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ తెలిపారు. మృతుడు కాకినాడ ఏలేశ్వరం రాజుగా గుర్తించామని అతను మతి స్థిమితం లేని కారణంగా చిన్నచౌకు పోలీసుస్టేషన్ పరిధిలో శనివారం అర్ధరాత్రి ఓ ఇంట్లోకి ప్రవేశించి వారి సామగ్రి చెల్లాచెదురు చేసి కేకలు వేయడంతో స్థానికులు, ఇంటి యజమానులు డయల్ 100కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అతన్ని చిన్నచౌకు పోలీసుస్టేషన్‌లో అప్పగించడం జరిగిందన్నారు. పోలీసుల విచారణలో ఆ వ్యక్తి పొంతనలేని సమాధానాలు చెప్పడంతో మతి స్థిమితం లేని వ్యక్తిగా భావించి ఆదివారం ఉదయం కడప రిమ్స్‌కు తరలించేందుకు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం డ్యూటీలోని మహిళా కానిస్టేబుల్ అతన్ని పిలవగా అతను పలకకపోవడంతో అధికారులకు సమాచారం ఇచ్చిందన్నారు. సీఐ శ్రీరామ శ్రీనివాస్, ఎస్సై రవికుమార్, వారి సిబ్బంది స్టేషన్‌కు చేరుకొని స్థానికంగా ఉన్న ఆర్ఎంపీని పిలిచి అతని ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. కొద్దిగా పల్స్ ఉండడంతో వైద్యుని సలహా మేరకు రిమ్స్‌కు తరలించారు. అక్కడ డ్యూటీ డాక్టర్‌పరిశీలించి మృతి చెందాడని తెలిపారు. పోలీసులు రాజును కొట్టలేదని అనారోగ్య కారణాల వల్లనే మృతి చెందాడని తెలిపారు. పోలీసులు అతన్ని కొట్టలేదని అతన్ని కస్టోడియల్ మృతిగా భావించి విచారణ జరపాల్సిందిగా విన్నవించడం జరిగిందన్నారు. ఈ మేరకు సోమవారం ఆర్డీవో మృతుని బంధువుల సమక్షంలో విచారణ జరిపి వాస్తవాలను తెలపడం జరుగుతుందని డీఎస్పీ వివరించారు.

# కోట్ల రూపాయలు విలువైన స్థలం కబ్జా





- కోర్టు నుంచి ఉత్తర్వులు వచ్చాయని హడావుడి చేసిన కబ్జాదారులు
- ప్రభుత్వ స్థలం అని నోటీసులు జారీ చేసిన అధికారులు
- కబ్జాపై పలు అనుమానాలు

బద్వేలు ఆగస్టు 6, ప్రభాతవార్త


పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. పార్కు కోసం వదిలిన ప్రభుత్వస్థలాన్ని కబ్జా చేసే ప్రయత్నం చేపట్టడంతో ఒక్క సారిగా అధికారులలు వాక్కువయ్యారు. కోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చామని నిర్మాణం చేపడతామని మొండిగా కబ్జా దారులు కట్టడాలు కట్టారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ, మున్సిపల్ అధికారులు అక్కడికి చేరుకొని స్థలాన్ని పరిశీలించారు. గతంలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలంలో పట్టాలు ఇచ్చారని ఆది ఆధారంగా కోర్టుకు వెళ్ళి నిర్మాణాలు చేపేట్టేందుకు ఉత్తర్వులు తెచ్చామని కబ్జాదారులు అధికారులకు వివరించారు. ఆ పత్రాలను రెవెన్యూ అధికారులు పరిశీలించగా రికార్డులో లేకపోవడంతో ప్రభుత్వ స్థలంగా గుర్తించారు. కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం జరిగింది. అయితే వైసిపి నాయకుడు ఆ ఆక్రమానికి పాల్పడుతున్నారని తెలుసుకున్న అధికారులు నోటీసులు జారీ చేశారు. అంతేకాకుండా కొన్ని నిర్మాణాలను తొలగించేశారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఆ స్థలాన్ని



పార్కు కోసం వదలడం జరిగిందని వాటికి సంబంధించి ఎలాంటి పత్రాలు లేవని గతంలో కొంత మంది రెవెన్యూ అధికారులు పట్టాలు ఇచ్చారని కోర్టుకు వెళ్ళారు. కోర్టు ఉత్తర్వులను పరిశీలించగా ఈ స్థలానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి అనుమతులు ఇవ్వాలని చెప్పడం జరిగిందని అయితే ఆ పత్రాలకు సంబంధించిన రికార్డు లేకపోగా గతంలో ఈ స్థలాన్ని పార్కు కోసం వదిలిన విషయం అందరికి తెలిసిందేనని దీనిపై నోటీసులు జారి చేయడం జరిగిందని తెలిపారు.

## ఓరంపాడు రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు ఆర్థిక సహాయం




రాజంపేట అర్బన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

గత నెలాఖరున ఓబులవారిపల్లె మండలం చిన్నఓరంపాడు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గాయపడిన మరో ఇద్దరికి ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఆదివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తిరుపతి పట్టణంలోని నారాయణాద్రి ఆసుపత్రిలోను, అమర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారిని పరామర్శించిన అనంతరం వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ఆర్థిక సహాయం అందజేయాలని సిఎం దృష్టికి తీసుకెళ్లారు. ఇంతలోపే నందలూరు మండలం చింతలకుంట గ్రామానికి చెందిన పప్పు వెన్నెల మృతి చెందడంతో ఆయన తండ్రి రామచంద్రారెడ్డికి 8 లక్షల చెక్కును అందజేశారు. అలాగే ఆడపూరు గ్రామానికి చెందిన కె.వెంకటసుబ్బమ్మ కుటుంబానికి 2 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు పాలగిరి మల్లికార్జునరెడ్డి, సింగిల్‌విండో ప్రెసిడెంట్ రామ్మోహన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం

కడప వైద్యవిభాగం, ఆగస్టు 6, ప్రభాతవార్త:




కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రాయలసీమలోని కడప, అన్నమయ్య, సత్యసాయి, చిత్తూరు, అనంతపురం జిల్లాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయ కమిటీ కన్వీనర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మీడియా సెల్ రాష్ట్ర ఛైర్మన్ ఎన్.తులసిరెడ్డి, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతంలు హాజరయ్యారు. ముందుగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా నిర్మించేందుకు కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల స్థాయిలో నిర్మాణం చేయడంతో పాటు 35 నియోజకవర్గాలకు కన్వీనర్లు ఏర్పాటు చేయడం జరిగిందని రాబోవు ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గట్టి పోటీ ఇవ్వనుందన్నారు. రాష్ట్రంలో జగన్ పార్టీ, చంద్రబాబు పార్టీ, పవన్ పార్టీలు బీజేపీకి తొత్తులుగా మారాయని ఆయనకు మద్దతు తెలపడం విడ్డూరంగా ఉందన్నారు. ఏపీలో వ్యవసాయం ప్రధానమైనదని, సాగునీటి రంగం గుండెకాయ లాంటిదని ఈ రంగాన్ని వైకాపా, టీడీపీ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్నారు. తెలుగుగంగ, గాలేరు-నగరి, హంద్రీనివా, వెలుగొండ, పులిచింతల ప్రాజెక్టులలో సింహభాగం హక్కులు కాంగ్రెస్ పాలనలో పూర్తి అయ్యాయని పోలవరం ప్రాజెక్టు పనులు 32 శాతం అనమతులు 90 శాతం కాంగ్రెస్ హయాంలో అయ్యాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పాలమూరు రంగారెడ్డి డిండి ఎత్తిపోతల పథకంలో కర్ణాటక రాష్ట్రం ఎగువ ప్రాజెక్టులలో అక్రమంగా నిర్మిస్తున్న వైకాపా, టీడీపీ ప్రభుత్వాలు అడ్డుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు విష్ణుప్రీతంరెడ్డి, రాష్ట్ర నాయకులు బండి జకరయ్య, నజీర్ అహ్మద్, గుండ్లకుంట శ్రీరాములు, బొజ్జా తిరుమలేష్, లీలా శ్రీనివాస్, ప్రసాద్‌గౌడ్, శ్యామలాదేవి, పూల భాస్కర్, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కన్వీనర్లు తదితర రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## అసైన్‌మెంట్ పంపిణీలో దళితులకు మొండిచేయేనా..?

మండలంలో ఎక్కువ శాతం ఉన్న దళితులకు అసైన్‌మెంట్‌లో లేని స్థానం

ఎమ్మెల్యే అనుచరులకు మొదటి ప్రాధాన్యత

అసైన్‌మెంట్ భూములు పంపిణీలో దళితులకు చివరి స్థానం

అసైన్‌మెంట్‌లో పారదర్శకత ఎక్కడుందని విమర్శిస్తున్న ప్రతిపక్షాలు

నందలూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త



నందలూరు మండలంలో మొత్తం 12 పంచాయతీలు ఉండగా అందులో ఒకటి అన్నమయ్య జిల్లాలోని అతిపెద్ద మేజర్ పంచాయతి నాగిరెడ్డిపల్లె-1. మండలంలో ఉన్న జనాభా శాతంలో సగానికి పైగా దళితులు, బడుగు బలహీనవర్గాల ప్రజలు ఉండగా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అసైన్‌మెంట్ కమిటీలో ఎవరైతే భూమిలేని దళితులు బడుగు బలహీనవర్గాలు, మైనార్టీలకు భములు కేటాయించే ఉద్దేశ్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కమిటిని ఏర్పాటు చేసింది. దీనికి అధ్యక్షులుగా నియోజకవర్గ ఎమ్మెల్యే ఉంటారు. నందలూరు మండలం ప్రస్తుత ఎమ్మెల్యే సొంత మండలం అయినప్పటికి ఇక్కడ అసైన్‌మెంట్‌లో భూముల పంపిణీ విషయంలో పారదర్శకత పాటించకపోగా గతంలో ఉన్నవారికి తిరిగి బినామీల పేరుతో అసైన్‌మెంట్‌లో అవకాశం కల్పిస్తున్నారని ఊహాగానాలు వినిపిస్తున్నాయని వీటిలో స్థానిక ఎమ్మెల్యే అనుచరులు వందలాది ఎకరాల్లో భూమిని ఆక్రమించుకొని వాటిని ప్రస్తుతం ఆన్‌లైన్‌లోకి ఎక్కించేలా చూడాలని పోటా పోటీగా ఎమ్మెల్యే కార్యాలయాల చుట్టూ తిరుగుతుండడం విశేషం. దళితుల్లో ఒక ఎకరం భూమి కూడా లేని ఎంతో మంది ఒడలంలో ఉన్నారు. వారిపైనా దృష్టి సారించాల్సిన ఎమ్మెల్యే వారిని పక్కనబెట్టి తనతో తిరిగేవాళ్లకే భూములు కేటాయించాలని స్థానిక తహశిల్దారుకు ఆదేశాలుఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కొంతమంది ఇదే విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినప్పటికి ఎటువంటి ఫలితం లేదని వారు అంటుండడం నిజమేనేమో అన్న రీతిలో సమాధానం వస్తోంది. నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతిలో అత్యధికంగా ఉండేది ఎస్‌సి వర్గానికి చెందినవారు. వారికి వేరే పంచాయతిల్లో భూములు ఇవ్వడం కుదరదని ఆ పంచాయతిలవారికే (మిగతా IIవ పేజీలో)

## తాగునీరు, వీధిలైట్లు లేక మల్లెంవారిపల్లె గ్రామ ప్రజల ఇక్కట్లు

– ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేసిన మహిళలు

– పట్టించుకోని అధికారులు



సిద్దవటం, ఆగస్టు 6, ప్రభాతవార్త:

గత 9 నెలలుగా తాగునీరు లేక అలాగే వీధిలైట్లు కూడా వెలగక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని బొగ్గిడివారిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో మల్లెంవారిపల్లె గ్రామ మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. మల్లెంవారిపల్లె కాలనీకి చెందిన సుమారు 30 కుటుంబాలు నివసిస్తున్నారు. మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఈ విషయమై సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోవడం లేదన్నారు. తాగునీరు కుళాయిలకు రాకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లి గంటల తరబడి వేచి తాగునీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే గత కొంత కాలంగా వీధిలైట్లు కూడా వెలగకపోవడంతో విష పురుగులు సంచరిస్తున్నాయని గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నామన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని వెంటనే మల్లెంవారిపల్లె గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుకుంటున్నారు. తాగునీటి సమస్య, విద్యుత్తు సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు నిరసన వ్యక్తం చేశారు.

## అల్లర్లను ప్రేరేపించిన చంద్రాబాబును మొదటి ముద్దాయిగా చేర్చాలి

### ఎమ్మెల్యే రాచమల్లు డిమాండ్




ప్రొద్దుటూరు ఆగస్టు 6, ప్రభాతవార్త

రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల సందర్శనార్థం చంద్రబాబు చేపట్టిన యాత్రలో భాగంగా పుంగనూరులో జరిగిన ఘటనకు బాధ్యుడిగా చంద్రబాబును మొదటి ముద్దాయిగా చేర్చాలని లేదంటే నిరసన దీక్షలు చేపడుతామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పుంగనూరులో పోలీసులపై టిడిపి అల్లరి మూకల దాడులను ఖండిస్తూ ఆదివారం వైసీపీ శ్రేణులతో కలిసి ఆయన శాంతియుత ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుంగనూరులో టిడిపి ఇన్చార్జి చంద్రబాబు పర్యటనపై మొదట తీసుకున్న రూట్ మ్యాప్ కాకుండా పుంగనూరు టౌన్‌లో ప్రవేశించడం ఆ ప్రాంతంలో భారీ బహిరంగ సభలో అల్లర్లను ప్రేరేపించే విధంగా మాట్లాడడంతో టిడిపి అల్లరి మూకలు పోలీసులపై దాడులకు తెగ పడ్డారని విమర్శించారు ఆ దాడులలో పోలీసులకు రక్త గాయాలయినా పెద్ద ప్రమాదాన్ని తప్పించారనడంలో సందేహం లేదు. పోలీసులపై దాడులు చేసిన టిడిపి నాయకులు కార్యకర్తలపై కేసులు నమోదు చేయాలని, ఇలాంటి అల్లర్లను ప్రోత్సహిస్తూ వ్యాఖ్యలు చేసిన చంద్రబాబును మొదటి ముద్దాయిగా చేర్చాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే దీక్షలకు దిగుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర వైసీపీ అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉలవల కోసం పేర్లు నమోదు చేసుకోండి

– ఏవో మమతారెడ్డి

కలికిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త:



వర్షాభావ పరిస్థితులతో వేరుసెనగ విత్తనాలు వేయనరైతులకు ఖరీఫ్ 2023 సీజన్‌కు సంబంధించి ప్రత్యామ్నాయంగా ఉలవలు సాగు చేసుకోవచ్చని విత్తనాలు అవసరమైన వారు ఆర్‌బీకే సెంటర్లలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కలికిరి మండలం వ్యవసాయాధికారిణి జీఆర్ మమతారెడ్డి పేర్కొన్నారు. ఏవో మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల కారణంగా కలికిరి మండల పరిధిలో వర్షాధార పంటలైన వేరుసెనగ, కంది, అనుములు, జొన్న, సజ్జ తదితర పంటల సాగు విస్తీర్ణం తక్కువ శాతం నమోదైందన్నారు. ముఖ్యంగా ఉలవ పంటను సెప్టెంబరులో కురిసే వర్షాలకు వర్షాధార పంటగా వేసుకోవచ్చున్నారు. కావాల్సిన రైతులు ఆర్‌బీకేలలో 80% సబ్సిడీతో ఆగస్టు 30 తరువాత తీసుకోవచ్చున్నారు. విత్తనాల కోసం ఆగస్టు 8వ తేదీ లోపు పేర్లు నమోదు చేసుకోవాలని ఏవో కోరారు.

# 80శాతం రాయితీతో ఉలవ విత్తనాలు

వ్యవసాయ అధికారి నాగేంద్రప్రసాద్

మదనపల్లె, ఆగస్టు 6 ప్రభాతవార్త :



వర్షాధారంగా పంటలు సాగించే రైతులకు 80శాతం రాయితీతో ఉలవ విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారి నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉలవ విత్తనాలకు కావాల్సిన రైతులు రైతుబరోసా కేంద్రంలో ఆధార్‌కార్డు, పట్టాపాసుపుస్తకం ఈనెల 8లోపు అందజేయాలన్నారు. రైతులు నమోదు చేసుకొన్న జాబితాలను ఈనెల 12న సామాజిక తనిఖీ చేపడుతుందన్నారు. 14న జాబితాను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఉలవ విత్తనాలు కావాల్సిన రైతులు అందరూ రైతుబరోసా కేంద్రాల్లో తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగు నిమిత్తం ఉలవ విత్తనాలు ఇస్తున్నట్లు తెలిపారు. రైతు బరోసా కేంద్రాల్లో విత్తనాలు సరఫరా చేసిన తరువాత రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

# మున్సిపల్ కార్మికుల బైక్‌ర్యాలీ



మదనపల్లె, ఆగస్టు 6 ప్రభాతవార్త :

రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు ఆదివారం పట్టణంలో మున్సిపల్ కార్మికులు యూనియన్ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వరి సురేష్‌కుమార్, పట్టణకార్యదర్శి దేవేంద్రకుమార్‌లు మాట్లాడుతూ మున్సిపాలిటిలో నెలకొన్న సమస్యలపై రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. కార్మికులక చెల్లించాల్సిన పెండింగ్ వేతనాలు ఇంతవరకు చెల్లించలేదన్నారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులందరిని రెగ్యులర్ చేస్తామని చెప్పిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు అవుతున్నా కార్మికుల సమస్యలు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలపరిష్కారం నిమిత్తం చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. సమస్యలపై మున్సిపల్ కార్యాలయం ఎదుట సోమవారం దర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు,వాసు, వృద్విరాజ్, మధు, నాగరాజు, వరప్రసాద్, గోపాల్, ఇంద్రాణి, తిరుమలప్ప, భాగ్యమ్మ, రత్నమ్మ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మొహరం వేడుకలు

ఘనంగా గ్రామపురవీధుల్లో ఊరేగించిన పీర్లు



రామసముద్రం, ఆగస్టు 6 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంలోని తిరుమలరెడ్డిపల్లెలో గత 9రోజులుగా జరుగుతున్న మొహర వేడుకలు ఆదివారంతో ముగిశాయి. హసేన్, హుసేన్‌ల ఫీర్లను గ్రామ ఊరేగింపు బాబయ్య గంధపు ఫీర్లకు ప్రత్యేక సదివింపులు చేసి హిందూ, ముస్లిం సోదరులు ఉదయం 4గంటలకు అగ్నిగుండ ప్రవేశం జరిగింది. వేడుకలను తిలరించడానికి కర్నాటక, తమిళనాడు నుండి భక్తులు వచ్చి అగ్నిగుండం ప్రవేశం చేశారు. మొహరం ఉత్సవం ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ చంద్రశేఖర్ బోందోబస్తు నిర్వహించారు. ప్రతి ఏడాది తిరుమలరెడ్డిపల్లెలో మొహరం వేడుకలు అంగరంగ వైభవంగా మత సామరస్యంగా, కులమతాలకు అతీతంగా ఈ వేడుకలు నిర్వహించడం జరుగుతోంది. వేడుకల్లో కొడుమూరు సిఐ శ్రీధర్‌రాజు పాల్గొని మొక్కులు తీర్చుకొన్నారు. బాబాయ్యలకు ప్రత్యేక సదివింపులు చేశారు. ఈ వేడుకల్లో హిందూ, ముస్లిం సోదరులతో పాటు అవని, విజయ్, వల్లాల వేణుగోపాల్ రాజు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనపరచిన విద్యార్థులకు నగదు బహుమతి



కురబలకోట, ఆగస్టు 6 ప్రభాతవార్త :

ఈ ఏడాది 2023జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు నగదు బహుమతులను మండలంలోని తెట్టు జడ్పిహైస్కూల్‌లో పంపిణీ చేశారు. పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన 543మార్కులు సాధించిన స్వప్నకు రూ.1000లు ద్వితీయ స్థానం ప్రవీన్‌కుమార్‌కు రూ.500లు, తెట్టు సర్పంచ్ నులక మనోహర్‌రెడ్డి ప్రధానం చేశారు. 90మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.500లు చొప్పున తెలుగు ఉపాధ్యాయులు ఉమామహేశ్వరమ్మ నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐదుమంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు



కురబలకోట, ఆగస్టు 6 ప్రభాతవార్త :

మిట్స్ కళాశాలకు చెందిన బిటెక్ మూడవ సంవత్సరంచదువతున్న ఐదుమంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు లభించాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. విద్యార్థులు నిరంజన్, వెంకట్, కిషోర్, శశికుమార్, శివశంకర్‌లకు చెన్నైలోని గోవిందులు నేషనల్ ఇన్‌స్ట్యూట్‌ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసర్చ్ కళాశాలలో వారికి ఇంటర్న్‌షిప్‌లు చేసేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ విద్యార్థులను కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్ చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ, ప్రిన్సిపాల్, విభాగాదిపతులు అభినందించారు.

# ప్రజా గాయకుడు గద్దర్ మృతికి సంతాపం

మదనపల్లె, ఆగస్టు 6 ప్రభాతవార్త :

ప్రముఖ్య ప్రజా గాయకుడు గద్దర్ మృతి పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు నేడకొ ప్రకటనలో సంతాపం తెలిపారు. ప్రజాయుద్ధనౌక గాయకుడు గద్దర్ ఆదివారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈసందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ తన కళలతో ప్రజలను చైతన్యపరచడానికి గద్దర్ కృషి చేశారని, అనేక దశాబ్దాల పాటు యువతను ఉర్రూతలూగించారని తెలిపారు. గద్దర్ మృతి అభ్యుదయ సాహిత్యలోకానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అన్నారు. వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

# అనుమానాస్పదస్థితిలో బోరు మెకానిక్ మృతి

మదనపల్లెక్రైం, ఆగస్టు 6 ప్రభాతవార్త :



అనుమానాస్పద స్థితిలో బోరు మెకానిక్ మృతి చెందాడు. ఈ సంఘటన ఆదివారం మండలంలో జరిగింది. పుంగనూరు మండలం ఒంటిమిట్టకు చెందిన పవన్(37) బోరు మెకానికల్ ఆదివారం మదనపల్లె మండలం మాలేపాడులో ఓ బోరు రిపేరి పనులు చేసేందుకు వచ్చాడు. పనుల్లో భాగంగా ఉన్నట్టుండి కిందపడిపోయి అక్కడిక్కిడే మృతి చెందాడు. సమాచారం అందుకొన్న తాలూకా పోలీసులు సంఘటనా స్థలానికిచేరుకొని మృతదేహాన్ని పరిశీలించి ఘటనపై ఆరా తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పోలీసులు అదుపులో హత్యకేసు నిందితులు

మదనపల్లెక్రైం, ఆగస్టు 6 ప్రభాతవార్త :

పట్టణంలో ఇటీవల ప్రైవేటు కళాశాల మహిళా లెక్చరర్ రుక్సానా దారుణహత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ మేరకు రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో ఇప్పటికే ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు మరింత ముందుకు దర్యాప్తు చేయగా ఈ హత్యలో మొత్తం 15మంది ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో హతురాలి భర్త ఖదీర్‌అహ్మద్‌పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కేసుకు సంబందించి క్షేత్రస్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రెడ్డికమ్యూనిటి డెవలప్‌మెంట్ సొసైటీ మండల ప్రధాన కార్యదర్శిగా హనుమంతురెడ్డి

మదనపల్లెక్రైం, ఆగస్టు 6 ప్రభాతవార్త :



రెడ్డి కమ్యూనిటి డెవలప్‌మెంట్ సొసైటీ మదనపల్లె మండల ప్రధాన కార్యదర్శిగా కొండ్రెడ్డి హనుమంతురెడ్డిని నియమిస్తూ రెడ్డి కమ్యూనిటి డెవలప్‌మెంట్ వ్యవస్థాపక అధ్యక్షులు యర్రపరెడ్డి సురేంద్ర రెడ్డి ప్రకటించారు. ఈమేరకు శనివారం హనుమంతురెడ్డికి నియామకపత్రం అందజేశారు. హనుమంతురెడ్డి తదుపరి ఉత్తర్వులు అందేవరకూ ఈ పదవిలలో కొనసాగుతాడని సురేంద్రరెడ్డి ప్రకటనలో తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శిగా నియమితులైన హనుమంతురెడ్డి మాట్లాడుతూ ఇతర రెడ్డి సంఘాలతో సమన్వయమై చేసుకుని రెడ్డి కమ్యూనిటి అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. రెడ్డి జాతి సమస్యల పరిష్కారం చేస్తూ వారి అభ్యునతికోసం అన్ని విధాల చేయూత నిస్తానన్నారు. హనుమంతురెడ్డి నియామకం పట్ల అతని స్నేహితులు ప్రతాప్‌రెడ్డి, బాచిరెడ్డి, తదితరులు అభినందనలు తెలిపారు.

# ప్రతిభ కలిగిన క్రీడాకారులకు అవకాశం



కడప కార్పొరేషన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:

పురుషుల హ్యాండ్ బాల్ సెలక్షన్లలో ప్రతిభ గల క్రీడాకారులను ఎంపిక చేసినట్లు హ్యాండ్ బాల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు చిన్నపరెడ్డి, సీనియర్ ప్లేయర్ శివప్రసాద్‌లు తెలిపారు. ఆదివారం కడపనగరంలోని మున్సిపల్ మైదానంలో ఉదయం పురుషుల సీనియర్ హ్యాండ్ బాల్ సెలక్షన్లు జరిగాయి. కార్యక్రమంలోముఖ్య అతిథిగా ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సమరనాథ్‌రెడ్డి, పీవీఆర్ పోతుల వెంకటరామిరెడ్డిలు హాజరై ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను గుర్తించి వారిని తీర్చిదిద్దే అవకాశం కల్పిస్తున్నారని కొనియాడారు. హ్యాండ్ బాల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు చిన్నపరెడ్డి, సీనియర్ ప్లేయర్ శివప్రసాద్‌లు మాట్లాడుతూ ఈనెల 19, 20 తేదీల్లో ప్రకాశం జిల్లా ఒంగోలులో జరగబోయే పురుషుల సీనియర్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌కు సంబంధించిన ఎంపికలు నిర్వహించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్ళలో బిజెపి కార్యాలయం ప్రారంభం

పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 06ప్రభాతవార్త:



పోరుమామిళ్ళలో బిజెపి కార్యాలయాలన్ని బిజెపి కడప జిల్లా అధ్యక్షుడు కర్నాటి ఎల్లారెడ్డి ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరుమామిళ్ళలో బిజెపి కార్యాలయం ప్రారంభించడం చాలా సంతోషించదగ్గ పరిణామమన్నారు. అందుకు సహకరించిన నియోజక వర్గ ప్రజలకు, బిజెపి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ అసెంబ్లీ కన్వీనర్ ఉట్టి శ్రీనివాసులు, బిజెపి మండలాధ్యక్షుడు పందరి, రమణాచారి, దంతిక పీరయ్య, కల్లూరు భాస్కర్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# పీడిత వర్గాల ఆశాజ్యోతి గద్దర్ మృతి

తంబళ్లపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త:



అణగారిన, పీడిత వర్గాల ఆశాజ్యోతి గద్దర్ మృతి తీరని లోటని తంబళ్లపల్లె పోర్టు స్వచ్ఛంద సేవా సంస్థ నియోజకవర్గ కన్వీనర్ ఆవుల నర్సింహులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం తంబళ్లపల్లె క్రాస్ రోడ్డులో ప్రజా గాయకుడు గద్దర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దర్ అణగారిన వర్గాల హక్కుల కోసం వారిని మాటలు, పాటలు రూపంలో చైతన్య పరిచిన మహనీయుడని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం విప్లవ రచయితగా గాయకుడిగా ఎన్నో కష్టనష్టాలను భరించి ప్రజా చైతన్యం కోసం అహర్నిశలు పోరాటాలు సాగించి అమరుడయ్యాడని కొనియాడారు. గద్దర్ మృతి రెండు తెలుగు రాష్ట్రాల్లో నిరుపేద ప్రజలకు తీరని లోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా బీసీ సంఘం నాయకుడు రామ్మూర్తి, పీర్లమాబు, పలువురు కార్మిక సంఘ నేతలు పాల్గొన్నారు.

# తిరుమల గుట్టపల్లిలో ఘనంగా మద్దెమ్మ దేవర



తంబళ్లపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె పంచాయతీ తిరుమల గుట్టపల్లిలో వెలసిన మద్దెమ్మ ఆలయంలో ఆదివారం నల్లపరెడ్డి దాయాదులు దేవర్లు నిర్వహించారు. నల్లపురెడ్డి దాయాదులు మద్దెమ్మ దేవతకు చీర, సారే సమర్పించారు. అమ్మవారికి ఆలయంలో ప్రధాన అర్చకులు అభిషేకాలు, ధూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పురాతన మద్దెమ్మ ఆలయ జీర్ణోద్ధరణ గావించి ఆలయానికి పూర్వవైభవం తీసుకొస్తామని నల్లపురెడ్డి దాయాదులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంతో పాటు సుదూర ప్రాంతాలలోని నల్లపురెడ్డి దాయాదులు హాజరై దేవరలో పాల్గొన్నారు.

# మానవత్వానికి మాయని మచ్చ చుండూరు నరమేదం



పీలేరు, ఆగస్టు 6 ప్రభాతవార్తః

పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి చుండూరు నరమేదంలో అశువులు బాసిన మతవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాలమహానాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున, మహిళా అధ్యక్షురాలు గుండ్లూరు రాజేశ్వరి, ఎర్రప్ప, విజయ్‌కుమార్, గురునాథం, వెంకటస్వామి, భాను ప్రకాష్‌లు మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన సర్వమానవ సమానత్వ స్ఫూర్తితో కల్పించబడిన ప్రాతినిధ్య హక్కుల అమలులో పాలక కులాలు ఎన్నో అవాంతరాలు కల్పించినప్పటికి దళితులు విద్యాసముపార్జన ద్వారా ఒక చైతన్య వంతమైన సమాజంగా పరిణామం చెందడం ప్రారంభమైంది. విద్యా ఉద్యోగ అవకాశాలలో ముందడుగు వేస్తూ తమ జీవనం కోసం అగ్రకులాల మీద ఆధారపడడం తగ్గడంతో కుల వ్యవస్థ బానిస సంకెళ్లు తెంచుకుని పుట్టుకతో సంక్రమించె కొన్ని ఆదిపత్య హక్కులను ప్రశ్నించడం మొదలు పెట్టింది దళిత సమాజం దళితులలో వస్తున్న ఈప్రశ్నించే స్వభావాన్ని జీర్ణించుకోలేకపోయిన అగ్రవర్ణాలు ఎప్పటికప్పుడు దళితుల మీద దాడులకు దోపిడీలకు తెగబడుతూనే ఉన్నాయి. ఆక్రమంలో జరిగిన మరొక ఆమానుషకాండే మానవత్వానికి మాయనిమచ చుండూరు నరమేధం అని చరిత్ర నుంచి పాటాలు నేర్చుకోకపోతే చరిత్ర మీకు గుణపాఠం నేర్పుతుంది అన్న బాబాసాహెబ్ అంబేద్కర్ మాటలను గుర్తు చేసుకుంటూ తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులకు ఘన మైన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో గట్టప్ప, ధరణ్‌కుమార్, సదాశివ, వెంకటరామయ్య, దామోదర్, రెడ్డెయ్య, చీకటిపల్లె, మల్లికార్జున, ఆనంద్, గంగాధర్, రవీంద్ర, రమేష్ ప్రసాద్, ద్వారక, లోకనాథం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయండి

కన్వీనర్లకు ఏపిసిసి ఆదేశాలు




మదనపల్లె, ఆగస్టు 6 ప్రభాతవార్త :

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నియోజకవర్గ కన్వీనర్లకు రాష్ట్ర పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాలు ఇచ్చారు. ఆదివారం కడప కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకమిటీ కన్వీనర్ల సమావేశానికి మదనపల్లె, తంబళ్ళపల్లె, పీలేరు, నియోజక వర్గాలకు చెందిన కన్వీనర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పీలేరు నియోజక వర్గ కన్వీనర్ రెడ్డిసాహెబ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే విధంగా రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారన్నారు. నియోజక వర్గ స్తాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి దిశానిర్దేశం సూచించారన్నారు. అదే విధంగా రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు సురేంద్రరెడ్డి, మహబూబ్‌ఫీర్, జీవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడికత్తిక సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

పీలేరు, ఆగస్టు 6 ప్రభాతవార్తః

స్తానికి డిపో మేనేజరు బండ్లకుమార్ ఆద్వర్యంలో ఆడికత్తిక సందర్భంగా ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. పాకాలలో వెలసిన శ్రీవల్లిదేవసేన సమేత శ్రీసుబ్రమణ్యస్వామి గుడికి ఈనెల 9,10వ తేదీలలో బుధ, గురువారాలలో పీలేరు నుంచి ప్రత్యేక బస్సులు నడుపబడును పీలేరు- పాకాల-4, కల్లూరు - పాకాల-2, దామలచెరువు- పాకాల-2, పీలేరు-సదుం-2 బస్సులు నడుపబడునన్నారు. పీలేరు పరిసర ప్రాంత భక్తులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రయాణించగలరని డిపో మేనేజరు కోరారు.

# అంగళ్ళు ఘటనపై టిడిపి నాయకులపై కేసు నమోదు

కురబలకోట, ఆగస్టు 6 ప్రభాతవార్త :

అంగళ్ళు ఘటనలో టిడిపి నాయకులపై పోలీస్‌కేసు నమోదు చేశారు. ఈనెల 4న అంగళ్ళు గ్రామం వద్ద చంద్రబాబునాయుడు పర్యటనలో చోటు చేసుకొన్న ఉద్రిక్తతలపై టిడిపినేతలపై కేసులు నమోదు అయినట్లు తెలిసింది. ఈఘటనకు సంబంధించి టిడిపి నేతలు నలుగురుతో సహా మరో ఇద్దరిపై కేసు నమోదు అయినట్లు తెలిసింది.

# బిసి భవనానికి స్థలం కేటాయించాలి



బద్వేల్ అర్బన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:

బద్వేలు బి.సి భవనానికి స్థలం కేటాయించాలనీ ఆదివారం బద్వేలు పట్టణంలోని ఆవాజ్ కమిటీ కార్యాలయంలో బి.సి ప్రజాసంఘాల ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో బద్వేలు నియోజకవర్గంలోని జనాభాలో సుమారు 50 శాతంవున్న బి.సి కులాల వారిని ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి కానీ,చట్టాలను గురించి కానీ ,సామాజిక పరిస్థితులను గురించి కానీ తెలియచేసి చైతన్య పరచుటకై బద్వేలు పట్టణం లో మహాత్మా జ్యోతిరావ్ పూలే బి.సి భవన నిర్మాణం కొరకు అనుకూలమైన ప్రభుత్వ స్థలం 50 సెంట్లు కేటాయించాలని,వై.యస్. ఆర్ కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి బద్వేలు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులకు, సంబంధిత రెవెన్యూ అధికారులకూ అనేక పర్యాయములు వినతిపత్రాలు ఇచ్చినా బద్వేలు నియోజకవర్గ బి.సి కులాల కోర్కె నెరవేరలేదని, గత తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఒక ఎకరం ప్రభుత్వ స్థలంలో బి.సి భవనాలు నిర్మిస్తామని చెప్పి బి.సిల ను మోసగించిందని, 2019 ఎన్నికల్లో బి.సి లందరూ వై.యస్.ఆర్ కాంగ్రేస్ పార్టీకి అండగా నిలిచారు అయినాకూడా మా చిరకాల కోరిక నేటికీ నెరవేరలేదని ప్రసంగించిన వక్తలందరూ ఆవేదన వ్యక్తంచేశారు.త్వరలోనే బద్వేలు నియోజకవర్గం స్థాయి బి.సి లను పెద్ద సంఖ్యలో సమీకరించి సమావేశం ఏర్పాటుచేసిన ఆందోళన కార్యక్రమాలను చేపట్టడానికి ప్రణాళికను తయారుచేయాలని నిర్ణయం చేయడమైనది.ఈ కార్యక్రమంలో ,జాతీయ బి.సి సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి, ఆవాజ్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అన్వర్ భాష,యాదవ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ యాదవ్, బద్వేలు నియోజకవర్గ ఆవాజ్ కమిటీ అధ్యక్షులు యస్.ఎ సత్తార్, బద్వేలు నియోజకవర్గ బి.సి సంక్షేమ సంఘ మాజీ బద్వేలు నియోజకవర్గ అధ్యక్షులు గానుగపెంట శివరామయ్య, బి.సి ముస్లింల మైనారిటీ నాయకులు రసూల్ ,ఖాజామొద్దీన్ పాల్గొని ప్రసంగించారు. 2019 ఎన్నికల్లో బి.సి లందరూ వై.యస్.ఆర్ కాంగ్రేస్ పార్టీకి అండగా నిలిచారు అయినాకూడా మా చిరకాల కోరిక నేటికీ నెరవేరలేదని ప్రసంగించిన వక్తలందరూ ఆవేదన వ్యక్తంచేశారు.త్వరలోనే బద్వేలు నియోజకవర్గం స్థాయి బి.సి లను పెద్ద సంఖ్యలో సమీకరించి సమావేశం ఏర్పాటుచేసిన ఆందోళన కార్యక్రమాలను చేపట్టడానికి ప్రణాళికను తయారుచేయాలని నిర్ణయం చేయడమైనది.ఈ కార్యక్రమంలో జాతీయ బి.సి సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి,ఆవాజ్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అన్వర్ భాష,యాదవ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ యాదవ్, బద్వేలు నియోజకవర్గ ఆవాజ్ కమిటీ అధ్యక్షులు యస్.ఎ సత్తార్, బద్వేలు నియోజకవర్గ బి.సి సంక్షేమ సంఘ మాజీ బద్వేలు నియోజకవర్గ అధ్యక్షులు గానుగపెంట శివరామయ్య, బి.సి ముస్లింల మైనారిటీ నాయకులు రసూల్ ,ఖాజామొద్దీన్ పాల్గొని ప్రసంగించారు.

# భూపతిరాజు సేవలు అమోఘం



రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త

ఎన్ఆర్ఐ అమెరికాలో వైద్యులుగా పనిచేస్తూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్న భూపతిరాజు సేవలు అమోఘమని సిద్ధార్థ కళాశాలల ఛైర్మన్ డాక్టర్ కొండూరు అశోక్‌రాజు అన్నారు. ఆదివారం రైల్వేకోడూరు మండలంలోని శెట్టిగుంట పంచాయతి జ్యోతి కాలనిలో అడాప్ట్ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ సహకారంతో అమెరికా స్వచ్ఛంద సంస్థ సహకారంతో భూపతిరాజు 5 లక్షల రూపాయలతో మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు అశోక్‌రాజు తెలిపారు. ఇటీవల కాలంలో భూపతిరాజు ముఖ్యంగా కరోనా సమయంలో ఎన్నో అద్భుత సేవలను, సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలకు అందజేశారని, అటువంటి మనసున్న మహారాజు భూపతిరాజు అని అశోక్‌రాజు కొనియాడారు. ముఖ్యంగా ఆయన చేస్తున్న సేవలను ప్రతిఒక్కరు గుర్తించాలని, మహోన్నతసేవ భూపతిరాజుకు దక్కిందని వారు కొనియాడారు. అనంతరం అశోక్‌రాజు, ఇంద్రవేణి దంపతులు వాటర్‌ప్లాంటును ప్రారంభించి జ్యోతికాలనివారికి అంకితం చేశారు. అనంతరం ఒక వికలాంగునికి 56 వేల రూపాయల చెక్కును ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లె మాజీ మండలాధ్యక్షుడు గంగరాజు వెంకటేశ్వర్‌రాజు, అడిషనల్ డిఎంహెచ్ఓ శైలజా, సర్పంచ్ చంద్ర, నీలకంఠయ్య, ధనంజయ్య, పూర్ణచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు. అశోక్‌రాజు దంపతులను గ్రామస్థులు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# రాజంపేట ఆర్‌యుబి వెంటనే పూర్తి చేయాలి



రాజంపేట అర్బన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

ఆర్‌యుబి సాధన సమతి గత నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రాజంపేట రైల్వేఅండర్ బ్రిడ్జి పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆర్‌యుబి సాధన సమితి డిమాండ్ చేసింది. ఆదివారం ఆర్‌యుబి వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమ నేతలు నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ ఒదర్భంగా ఆర్‌యుబి సాధన సమితి నేత చిట్వేలి రవికుమార్ మాట్లాడుతూ రైల్వేశాఖ తనవాటాగా అండర్‌బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసినా రాష్ట్ర ప్రభుత్వం తనవాటా నిధులను కేటాయించకుండా చేతులెత్తేసిందన్నారు. రైల్వేట్రాక్ ఇరువైపులా అప్రోచ్‌రోడ్డు నిర్మాణం గురించి పట్టించుకోకపోవడం శోచణీయమన్నారు. అధికారపార్టీ ప్రజా ప్రతినిధులు వేలాదిమంది ప్రజలకు ప్రయోజనకరమైన ఆర్‌యుబి పనులను పూర్తి చేసేందుకు కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఆర్‌యుబి పనులు పూర్తి చేసినట్లయితే ఈ ప్రాంతం అభివృద్ధితో పాటు 15 గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని, కనీసం వెయ్యి విద్యార్థులకు నువుగగా ఉంటుందని పేర్కొన్నారు. కనీసం రెవెన్యూ ఆర్ అండ్ బి అధికారులు సమస్య పరిష్కారానికి కనీసం ఆర్‌యుబి వైపు కన్నెత్తి చూడకపోవడం శోచణీయమన్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు రెవెన్యూ, ఆర్‌అండ్‌బి అధికారులు స ్పందిం చి ఆర్‌యుబి పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టకపోతే ఉద్యమం తప ్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో పగిడి సుబ్బరాయుడు, సుబ్రమణ్యంరెడ్డి, రమణ, రమేష్, సురేష్, తోట హరి, జిలాని, శంకరయ్య,

# బడుగు బలహీన వర్గాల విప్లవ స్పూర్తి గద్దర్

– దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు

కడప వైద్యవిభాగం, ఆగస్టు 6, ప్రభాతవార్త:



దశాబ్దాల కాలంగా ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న ప్రజా గాయకుడు గద్దర్ మరణం ప్రజానీకానికి తీరని లోటని మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బడుగు, బలహీన వర్గాల విప్లవ స్పూర్తి గద్దర్ అని పేర్కొన్నారు. ఆయన నిరంత రం సామాజిక న్యాయం కోసం పరితపించేవారని ఆయనను కొనియాడారు. ఆయన మరణం తీరని లోటని ఈ సందర్భంగా నివాళులు అర్పించారు.

# విస్తృతంగా వాహనాలు తనిఖీ

– ఎస్సై తులసీ నాగప్రసాద్



సిద్దవటం, ఆగస్టు 6, ప్రభాతవార్త:

సిద్దవటం ప్రధాన రహదారి పోలీస్ లైన్ క్రాస్ వద్ద విస్తృత వాహనాలు తనిఖీ చేపట్టిన మండల ఎస్సై తులసీ నాగప్రసాద్ వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ వాహనాల పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు. ద్విచక్ర వాహనదారులకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలని, అతివేగం ప్రమాదకరమని వాహనదారులకు తెలిపారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై నాయక్, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# హోమియో వైద్య శిబిరానికి విశేష స్పందన



వేంపల్లె, ఆగస్టు 6, ప్రభాతవార్త :

వేంపల్లెలో ఆదివారం అవోపా ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ క్రిష్టిపాటి వెంకట శేషఫణి శిబిరానికి వచ్చిన రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ క్యాంపునకు కొప్పరపు రాజగోపాల్, ధర్మపత్ని రుషేంద్రమణి, కుమారులు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కొప్పురపు అశోక్‌కుమార్, భార్య నాగసుధ, అవోపా అధ్యక్షులు పుల్లగూర గోవర్ధన్, నిర్వాహకుడు సాయిసత్యనారాయణ, సెక్రెటరీ రాధాక్రిష్ణ, ట్రెజరర్ రాము, శివకిరణ్, సాయికిరణ్, కౌశిక్, కిరణ్, మధుకర్ పాల్గొన్నారు.

# నిధుల దుర్వినియోగంపై కలెక్టరేట్ ఎదుట ఆందోళన

బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు



రాజంపేట అర్బన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతిలకు కేటాయించిన 1415 ఆర్థిక సంఘం నిధులను జగన్ సర్కార్ దుర్వినియోగం చేసిన వ్యవహారంపై బిజెపి రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈనెల 10న కలెక్టరేట్ ఎదుట పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాజంపేట అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు పేర్కొన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం మంజూరు చేస్తున్న నిధులను పక్కదారి పట్టించడంపై ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీపరంగా ఆందోళన చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకే కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ఆందోళనకు పార్టీశ్రేణులు తరలిరావాలని కోరారు. ఈ ఆందోళన కార్యక్రమానికి సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు తరలిరావాలని పిలుపునిచ్చారు. పంచాయతి ఖాతాల్లో జమ చేసిన నిధులను సర్పంచ్‌లకు తెలియకుండా జగన్ సర్కార్ ఇష్టమొచ్చినట్లు దారి మళ్లించి దుర్వినియోగం చేయడం దారుణమన్నారు. ఈ సమావేశంలో బిజెపి ఒబిసి మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ, మండల కమిటి అధ్యక్షురాలు ప్రభావతి, పట్టణ ప్రధాన కార్యదర్శి జికె నాగరాజు, ఉపాధ్యక్షులు తోట నగేష్, పి.సూర్యచంద్ర, పి.రమణ, మాకం రవి తదితరులు పాల్గొన్నారు.

# 10న మండల సర్వసభ్య సమావేశం

చిన్నమండెం, ఆగస్టు 06ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ సభాభవనంలో ఈనెల 10న మండల అధ్యక్షురాలు సుధామాధురి అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం జరగనున్నట్లు ఎంపిడివో రహీంసాబ్ తెలిపారు. ఈ సమావేశం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశానికి ఎంపిటిసి, సర్పంచ్‌లు, జడ్పీటిసి సభ్యులు, అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అంశాలపై చర్చ ఉంటుందన్నారు. పూర్తి సమాచారంతో అధికారులు రావాలని తెలిపారు.

# నూతన టిటిడి ఛైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పంజం



రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానం నూతన అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టనున్న భూమన కరుణాకర్‌రెడ్డిని ఆదివారం అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మొదటిసారిగా ఛైర్మన్‌గా పనిచేసిన కరుణాకర్ రెడ్డి మరోమారు టిటిడి ఛైర్మన్‌గా ఎన్నిక కావడం సంతోషకరమైన విషయమని పంజం పేర్కొన్నారు. భవిష్యత్తులో భూమన కరుణాకర్‌రెడ్డి మరెన్నో పదవులు అలంకరించాలని సుకుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

# శిల్పారామంలో అలరించిన చిన్నారులు



కడప కార్పొరేషన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:

శిల్పారామంలో చిన్నారుల సాంస్కృతిక నృత్యాలతో వీక్షకులను అలరించారు. ఆదివారం కడప శిల్పారామంలో ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వాబా సిస్టర్ ప్రతిభాపా మాట్లాడుతూ స్నేహితుల దినోత్సవం విశిష్టత గురించి వివరించారు. యోగా విశిష్టతను, ప్రయోజనాలను తెలిపారు. అనంతరం శిల్ప కళావేదికపై మిస్పా మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో చిన్నారులు తన నృత్య ప్రదర్శనలతో ప్రతిభ కనబరిచారు. చిన్నారులు సినీ గీతాలకు నృత్య ప్రదర్శనలు చేశారు. శిల్పారామం పర్యవేక్షణాధికారి శివప్రసాద్‌రెడ్డి, సాంస్కృతిక కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# గంగమ్మ తల్లి.. కోరిన కోర్కెలు తీర్చే వరప్రదాయిని..

– భక్తులతో కిక్కిరిసిన శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి ఆలయం..

లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త:



రాయచోటి అన్నమయ్య జిల్లాలో ప్రసిద్ధిగాంచిన లక్కిరెడ్డిపల్లె అనంతపురం గంగమ్మ తల్లి ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసింది. వేకువ జామునుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ప్రారంభమయ్యాయి. అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆలయ ఈఓ రవీంద్ర రాజు ఛైర్మన్ సామల నరసింహారెడ్డిలు భక్తులకు వసతి సౌకర్యాలను కల్పించారు. వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు రెడ్డి శేఖర్ రామచంద్ర యాదవులు అమ్మవారిని ప్రత్యేకంగా పూలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# బిజేపి మళ్లీ అధికారంలోకి రావాలంటూ తిరుమలకు పాదయాత్ర

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:




కేంద్రంలో మరోసారి నరేంద్ర మోదీ ప్రధాన మంత్రి అయ్యి, దేశాన్ని పరిపాలించాలని ఆకాంక్షిస్తూ, ఆదివారం నాడు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధికి తిరుమలకు ఐదు రోజుల పాటూ పాదయాత్ర చేస్తున్నామని బిజెపి యువమోర్చా రాష్ట్ర నాయకులు యాదవ్ నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాత్ర కడప జిల్లా ప్రొద్దటూరు నుంచీ కమలాపురం, కడప, ఒంటిమిట్ట, రాజంపేట, కోడూరు మీదుగా 5వ రోజు శ్రీవారి సన్నిధి చేరుకుంటుందని అందరి ఆకాంక్ష మేరకు మరోసారి బిజెపి సారాధ్యంలో మోదీ సర్కార్ ఏర్పడుతుందని బిజెపి యువ మోర్చా రాష్ట్ర నాయకులు యాదవ్ నరేష్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వెంకటేశ్వర స్వామి భక్తులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డిది చంద్రబాబులా దిగజారేతత్వం కాదు

చంద్రబాబు, లోకేష్‌కు ఓటమి దిగులు : రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

పీలేరు, ఆగస్టు 6 ప్రభాతవార్తః

రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిది తెదేపా అధినేత చంద్రబాబునాయుడు వలె దిగజారే తత్వం కాదని రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ నియోకవర్గ వైసీపీ కార్యదర్శి వెంకటరమణ(రాయుడు)తో కలిసి ఆయన మాట్లాడుతూ పుంగనూరు, అంగళ్లలో జరిగిన విధ్వంసానికి, పోలీసులు, ప్రజలపై జరిగిన దాడులకు తెదేపా అధినేత చంద్రబాబునాయుడు చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యలే కారణమన్నారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ, 14 సంవత్సరాల సీఎంగా పనిచేశానని గొప్పలు చెప్పుకునే చంద్రబాబునాయుఉ జలాశయాల పరిశీలన పేరిట సాగిస్తున్న యాత్ర రైతుల ప్రయోజనాల కోసం ఉద్దేశించినది కాదని, కేవలం రెచ్చగిట్టే వ్యాఖ్యలతో ఘర్షణలకు ఆజ్యం పోసి శాంతి భద్రతల సమస్యను సష్టించేందుకే అన్నారు. తాను సీఎంగా ఉన్నప్పుడు ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తిచేయని పెద్దమనిషి, పుంగనూరు, తంభళ్లపల్లె నియోజకవర్గం వర్గాల్లో రైతుల శ్రేయస్సు కోసం నిర్మించ తలపెట్టిన మూడు ప్రాజెక్టుల నిర్మాణానికి కోర్టులో కేసులు వేయించి అడ్డుకోవడం దారుణమన్నారు. తొలి నుంచి వ్యవసాయం దండగ అంటూ రైతుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న చంద్రబాబునాయుడు ప్రస్తుతం అధికారం కోసం రైతుల పట్ల కపట ప్రేమను ప్రదర్శిస్తూ మొసలి కన్నీరు కారుస్తున్నారని అయితే చంద్రబాబు మాయ మాటలను ఏ ఒక్క రైతు నమ్మే పరిస్థితి లేదన్నారు. ప్రాజెక్టుల సందర్శన పేరిట ఘర్షణలకు ఆజ్యం పోస్తున్న చంద్రబాబునాయుడు దిగజారుడుతనాన్ని ప్రజలు గమనిస్తున్నారని, రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కల్పించే దుర్మార్గాలను మానుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. చంద్రబాబునాయుడు వలె మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూడా ఒక మెట్టు దిగి తన అభిమానులు, అనుచరులను ఉసిగొలిపితే చంద్రబాబునాయుడుగానీ, లోకేష్‌ను గానీ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అడుగుపెట్టనివ్వమన్నారు. అయితే మంత్రి పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడరని ప్రజలకు సేవలు అందించడం ద్వారా వారి మనసులను గెలుచుకుంటారన్నారు. కుట్రలు, కుతంత్రాలు, వెన్నుపోటు రాజకీయాలకు చంద్రబాబునాయుడు కేరాఫ్ అడ్రస్ అని ఆయనకు ఈవిద్యలు పుట్టుకతో వచ్చాయని విమర్శించారు.



## కిశోర్ చట్టాలను తెలుసుకో..

చంద్రబాబునాయుడు పర్యటించేందుకు చిత్తూరు జిల్లా ఎవరి జాగీరు కాదని అనాలోచితంగా మాట్లాడిన తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ముందుగా చట్టాలను తెలుసుకోవాలని రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. తన అన్న కిరణ్‌కుమార్‌రెడ్డి కూడా సీఎంగా పనిచేశారని జెడ్ ప్లస్ కేటగిరి భద్రత కలిగిన వీవీఐపీలు తమ పర్యటన గురించి 24 గంటల ముందుగా రోడ్ మ్యాప్ సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందించాలన్న కనీస జ్ఞానాన్ని కూడా లేకుండా మాట్లాడడం అవివేకమన్నారు. రోడ్డు మ్యాప్ మేరకు పుంగనూరు బైపాస్ రోడ్డు మీదుగా వెల్లాల్సిన చంద్రబాబు నాయుడు అందుకు విరుద్ధంగా పోలీసులకు ఏమాత్రం ముందస్తు సమాచారం ఇవ్వకుండా పుంగనూరు పట్టణంలో యాత్ర సాగించి తన పార్టీ శ్రేణులను దాడులకు పురమాయించడంతోనే పుంగనూరులో పచ్చ గుండాల ఆధ్వర్యంలో విధ్వంశ కాండ సాగిందని ఈదురాగతానికి ప్రధాన కారకుడిగా చందద్రబాబునాయుడు ఏ -1 ముద్దాయిగా కేసు నమోదుచేయాలని డిమాండు చేశారు. చంద్రబాబు మెప్పుకోసం కిశోర్‌కుమార్‌రెడ్డి అజ్ఞానంతో మాట్లాడటం సరికాదన్నారు. ఈకార్యక్రంలో జర్రావారిపల్లె సర్పంచి ముని భాస్కర, నాయకులు ఆనంద్, రవి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సభలతో వైసీపీ నాయకులకు వణుకు

మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి, ఆగస్టు 6, ప్రభాతవార్త:

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రాజెక్టుల సందర్శనలు, బహిరంగ సభలతో వైసీపీ నాయకులకు వణుకు పుట్టిందని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు రాయచోటి మండలం మాధవరం పంచాయతీలో ఆదివారం రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అస్తవ్యస్తంగా తయారైన రాయలసీమ ప్రాజెక్టుల్లో ప్రభుత్వ తప్పులు ఎత్తిచూపుతున్నారనే అక్కసుతో వైసిపి దాడులకు పాల్పడుతుందని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. వైసిపి అల్లర్లకు, దాడులకు టిడిపి నాయకులు కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఇంతకు రెట్టింపు ఉత్సాహంతో ప్రజా సమస్యలపై పోరాడుతాం అన్నారు. పుంగనూరులో నారా చంద్రబాబునాయుడు వచ్చే మార్గంలో రాళ్లదాడి లో జగన్ రెడ్డి ప్రణాళికల, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రేరణ ఉందన్నారు. సభ్య సమాజం తలదించుకు నేలా వైసీపీ సైకోల ప్రవర్తన ఉందని, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కాన్వాయ్ పై చేసిన రాళ్లదాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రమేష్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. టిడిపి నేతలను రెచ్చగొట్టేలా వైసీపీ శ్రేణులను ప్రేరేపించడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు పర్యటనల్లో తగిన భద్రత కల్పించడంలో పోలీస్ వ్యవస్థ విఫలమవడం పోలీస్ వ్యవస్థకే సిగ్గుచేటు అన్నారు దాడులకు పాల్పడిన వైసీపీ వారిని వెంటనే అరెస్ట్ చేయాలన్నారు పులివెందులలో నారా చంద్రబాబు నాయుడు సభకు వచ్చిన ప్రజానీకాన్ని చూసి ఓర్వలేక జగన్ రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని అడ్డుపెట్టుకొని టిడిపి కార్యకర్తలను రెచ్చగొట్టి, అల్లర్లు సృష్టించారన్నారు. మీ పతనం ఆల్రెడీ మొదలైంది. అందుకు నిదర్శనం ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించడమే అన్నారు కడప కంచుకోటనే బద్దలు కొట్టిన ప్రజలు రాష్ట్రవ్యాప్తంగా టిడిపి వైపే మొగ్గుచూపుతున్నారు అన్నారు అల్లర్లు సృష్టిస్తే ప్రజల ప్రాణాలకు అపాయం ఉంది అని తెలిస్తే చంద్రబాబు నాయుడు సభకు ఎవరు రారని పథకం ప్రకారం అల్లర్లు సృష్టించారన్నారు జగన్ రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు చంద్రబాబునాయుడు కంటికి రెప్పలా కాపాడారన్నారు .అప్పుడు చంద్రబాబునాయుడు అనుకుని ఉంటే మీరు పాదయాత్ర చేసేవారు కాదన్నారు చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఒక్క మాట చెప్తే ఎక్కడికి ఎక్కడ పసుపుదళం వైసీపీ ఎమ్మెల్యేలపై తిరగబడతామన్నారు జగన్ రెడ్డి అల్లర్లు సృష్టించడం వల్ల సంఘ విద్రోహిగా చరిత్రలో నిలిచిపోతాడు అన్నారు ఇలా అల్లర్లు సృష్టిస్తే వైసీపీని పూర్తిగా భూస్థాపితం ప్రజలే చేస్తారన్నారు తాటాకు చప్పుళ్లకు ఎవరు భయపడరని రమేష్ కుమార్ రెడ్డి చెప్పారు.

## రమేష్‌కుమార్‌రెడ్డికి మాధవరంలో ఘనస్వాగతం

మాధవరం పంచాయతీ మూలపల్లె చెంచు రెడ్డి గారి పల్లె రెడ్డివారిపల్లె బండ కింద పల్లె కాలువ పల్లె గుట్ట కిందపల్లె మాల పల్లెల ప్రజలు రమేష్ కుమార్ రెడ్డికి బాణసంచా పేల్చుతూ మహిళల కర్పూర హారతులతో పూలమాలలతో దుశాలవాలతో స్వాగతం పలికారు ప్రజలతో కలిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు అలుపెరగకుండా రమేష్ కుమార్ రెడ్డి ఇంటింటికి వెళ్లి వైసీపీ అరాచకాలు అక్రమాలు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని రమేష్ కుమార్ రెడ్డి ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా క్లస్టర్ ఇంచార్జ్ ఎంవి రమణారెడ్డి సైకం రమేష్ రెడ్డి పుల్లగూర రామాంజులు రాష్ట్ర బీసీ సాధికార సమితి శివప్రసాద్ నాయుడు తెలుగు యువత అధ్యక్షులు విశ్వనాథ నాయుడు భాస్కర్ నాయుడు శివరాం చలపతి నాయుడు రాంభూపాల్ రెడ్డి సుదర్శన్ రెడ్డి వెంకటేశ్వర వాసు హరినాద్ రెడ్డి గంగిరెడ్డి జనార్ధన్ రెడ్డి శ్రీరాములు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ లక్షుమ్మ మృతి

గోపవరం,ఆగస్టు 6 ప్రభాతవార్త;



మండలంలోని ఎస్‌రామాపురం మాజీ సర్పంచ్ బండారు లక్షుమ్మ(45) అనే మహిళ ఆదివారం మృతి చెందింది.ప్రస్తుతం ఆ గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో ఆయాగా పని చేస్తో ఉండేది. మృతురాలు గత కొంత కాలంగా అనారోగ్యానికి గురైంది.గుండె నోప్పితో బాదపడుతున్న లక్ష్మును కుటుంబ సబ్యులు వైద్యం కోసం తిరుపతికి తీసుకెల్లారు.వైద్య చికిత్స పొందుతూ మృతి చెందింది.మృతదేహాన్ని స్వగ్రామమైన రామాపురానికి తీసుకొచ్చారు.

# దూదేకులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

– రాష్ట్ర అధ్యక్షుడు రసూల్



కడప వైద్యవిభాగం, ఆగస్టు 6, ప్రభాతవార్త:

దూదేకులు రాజకీయంగా ఎదిగినప్పుడు మాత్రమే సామాజిక గుర్తింపు, గౌరవం లభిస్తుందని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఒ.రసూల్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం కడప నగరంలోని ఎర్రముక్కపల్లిలోని దూదేకుల భవన్‌లో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లా అధ్యక్షతన సభ నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా రసూల్ మాట్లాడుతూ దూదేకులు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదుగుదలకు పోరాటం చేయాలన్నారు. అనంతరం సుంకేసుల బాదుల్లా మాట్లాడుతూ దూదేకులు రాజకీయంగా చైతన్యవంతులుగా ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రకాశం జిల్లాలోని గిద్దలూరు నియోజకవర్గంలో దూదేకులు ఎక్కువగా ఉన్నారన్నారు. ఎంఎల్ఏ, ఎంపీ, ఎంఎల్‌సీ అవకాశాల దగ్గర నుంచి ఎర్రముక్కపల్లి కార్పొరేటర్ స్థానాల కోసం పోరాటం చేసి సాధించుకోవాలన్నారు. తరువాత అక్బర్‌వలీ మాట్లాడుతూ షాదీతోపా పథకాన్ని దూదేకులకు వర్తింపజేయడానికి పోరాటం ద్వారా సాధించడం జరిగిందన్నారు. అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అందులో భాగంగా కడప, అన్నమయ్య జిల్లాల నూతన అధ్యక్షునిగా పగడాల పెద్దన్న నాయకత్వాన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా స్థాయి దూదేకుల సంఘం నాయకులు, వందలాది మంది సంఘ సభ్యులు, చెంద్రాఉడు, కుళాయప్ప, మహిళా నాయకులు రజియా బేగం, సజీనా, పలువురు సర్పంచులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా పోలేరమ్మ జాతర




కడప వైద్యవిభాగం, ఆగస్టు 6, ప్రభాతవార్త:

కడప నగరంలోని విశ్వనాపురంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ తల్లి జాతర అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుగుతుందని ఆలయ ధర్మకర్త వరం రెడ్డి ప్రసాద్ తెలిపారు. ఆదివారం నగరంలోని రైల్వేట్రాక్ విశ్వనాథపురంలో స్థానికులు పొట్టేలు, కోళ్లు, పొగళ్లను అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పించాలని తెలిపారు. ఈ ఆలయం పురాతనమైందని తెలంగాణలో లాగా ఇక్కడ కూడా బోనాలు పండుగలాగా జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాలుగా పోలేరమ్మకు జాతర జరపడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అలాగే మధ్యాహ్నం పోలేరమ్మ జాతర సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్ (కడప వేణుమాదవ్), బీజేపీ నాయకులు అనంత కేశవ, వైసీపీ నాయకులు శ్రీరాములు, గ్రామ పెద్దలు, వెంకట రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, ఆగస్టు 6 ప్రభాతవార్త :



అప్పుల బాధతో మన స్థాపం చెంది ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. రామసముద్రం మండలం చెంబకూరు పంచాయితీ దిగువ పల్లెకు చెందిన శ్రీనివాసులు(50) రైతు, ఈ నేపథ్యంలో అప్పుల బాదతో మనస్థాపం చెంది ఆదివారం పొలం వద్ద పురుగుల మందుతాగి పడిపో యారు. గమనించిన రైతులు బాధితున్ని 108లో జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యంకోసం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పుల ఒత్తిళ్ళతో ఆత్మహత్య కుయత్నించినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# రూ.50లక్షలతో ఆసుపత్రి ల్యాబ్‌కి భూమిపూజ



రామాపురం,ఆగస్టు 6 ప్రభాతవార్త;

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆసుపత్రి ల్యాబ్ భవన నిర్మాణానికి రూ. 50 లక్షలను మంజూరు కాగా వాటి భూమి పూజ పనులు ఆదివారం గుత్తేదారు కొండ బలరాం రెడ్డి సారథ్యంలో జెడ్పిటిసి మాసన వెంకటరమణ. సర్పంచుల సంఘం అధ్యక్షులు అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డిలు భూమి పూజ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆసుపత్రికి అన్ని వసతులు ఉండిన ల్యాబ్ సౌకర్యం సక్రమంగా లేకపోవడం వల్ల ఓపికి నిత్యం రోగుల సంఖ్య పెరుగుతుండడంతో ల్యాబ్ నిర్మాణం అవసరం ఉందని శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను సంప్రదించి ప్రత్యేక నిధులు మంజూరు చేయడం హర్షనియమని వారన్నారు. ఈ ల్యాబ్ ఏర్పాటు చేయడం వల్ల అన్ని రకాల వ్యాధులకు సంబంధించి దూర ప్రాంతాలకు వెళ్లకుండా అన్ని రకాల పరీక్షలు నిర్వహించబడతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథ్ రెడ్డి. మాజీ ఎంపీపీ జనార్దన్ రెడ్డి. వెంకటకృష్ణారెడ్డి. రమేష్ రెడ్డి. ప్రసాద్ రాజు సూర్యనారాయణ రెడ్డి. ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చగొట్టి దాడులు చేయించడం చంద్రబాబుకు తగదు

వేంపల్లె, ఆగస్టు 6, ప్రభాతవార్త :



చిత్తూరు జిల్లా పుంగనూరులో తెదేపా కార్యకర్తలను దగ్గరుండి రెచ్చగొట్టి దాడులు చేయించడం తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడుకు తగదని వైఎస్ఆర్ విద్యార్థి విభాగం కడప ప్రధాన కార్యదర్శి రహంతుల్లా ఖాన్ పేర్కొన్నారు. వేంపల్లెలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పుంగనూరులోకి రాకుండా అడ్డుకున్న పోలీసులపై టీడీపీ శ్రేణులు విచక్షణా రహితంగా బీరుబాటిళ్లు, కర్రలు, రాళ్లతో దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు. పుంగనూరు విధ్వంసానికి చంద్రబాబే కారణం అన్నారు. ఎంపీటీసీ ఖాన్ మాట్లాడుతూ చంద్రబాబు తీరు మార్చుకోకపోతే ప్రజలే చంద్రబాబును రాళ్లతో తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని తెలిపారు. చంద్రబాబు పిచ్చివైఖరిని ఎన్నికల అధికారి దృష్టికి తీసుకువెళ్తామని వైస్ ఎంపీపీ బాబాషరీఫ్ పేర్కొన్నారు.

# మానవత్వం మూర్తీభవించినవేళ

ఆసుపత్రిలో ఉన్న వ్యక్తి కోసం 80 మంది రక్తదానం

రాజంపేట అర్బన్, ఆగస్టు 6 ప్రభాతవార్త



అంతు తెలియని వ్యాధితో నరకం అనుభవిస్తున్న ఓ వ్యక్తికి సేవా సంస్థలు మానవత్వంతో ఆదుకునేందుకు ఆపన్నహస్తం అందించాయి. ఓ స్కూల్లో బాధితుని పిల్లలు చదుతుండడంతో ఆ స్కూల్ కరసా ్ంం డెంట్ సేవా సంఘాలతో చేతులు కలిపారు. ప్రతినెలా కనీసం 2 సార్లు రక్తం శరీరంలోకి ఎక్కించకపోతే బతకడమే కష్టమన్న వైద్యుల హెచ్చరికను మానవత్వం తో పరిష్కరించేందుకు ముందుకు కదిలారు. ఉస్మాన్‌నగర్‌కు చెందిన షేక్ ముజీబ్ బాషా అంతు తెలియని వ్యాధితో బాధపడుతున్నారు. ఎన్ని ఆసుపత్రులు తిరిగినా, స్థోమతకు మించి ఖర్చు చేసినా వ్యాధి నిర్ధారణ కాలేదు. అయితే ప్రతి 15 రోజులకు ఒకసారి ఒక యూనిట్ రక్తం ముజిబ్‌బాషాకు ఎక్కించాల్సిందే. దీంతో ముజిబ్‌బాషా పిల్లలు చదువుతున్న ప్యూచర్‌మైండ్ కరస్పాండెంట్ నందకిషోర్, హెల్పింగ్‌హ్యాండ్స్ సంస్థతో కలిసి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసేందుకు నిర్ణయించి తెలిసిన వారందరికి సమాచారం అందించారు. 80 మందికి పైగా దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఇక రక్తం సమస్య లేకుండా ముజిబ్‌ను ఆదు కునేందుకు తమవంతు కర్తవ్యంగా ఈ పని చేశామని, కరస్పాండెంట్ నందకిషోర్, హెల్పింగ్‌హ్యాండ్స్ వ్యవస్థాపకులు పలుకూరి వెంకటరమణలు పాల్గొన్నారు. స్వచ్ఛందంగా యువకులు వచ్చి రక్తదానంలో పాల్గొన్నారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తుంగా రమణారెడ్డి, ఎన్.శివరాజు, ఎస్.అబ్దుల్లా, యుపిరాయుడు, ప్యూచర్‌మైండ్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.రామాంజులు, కాలేషా, ప్రియ, శిరీషా పాల్గొన్నారు.

